క్లుప్తంగా

రేపు ధర్నా

టేకుమట్ల: రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం రేపు(శనివారం) హనుమకొండలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని రెడ్డి జేఏసీ మండల అధ్యక్షుడు కూర సురేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో తెలిపిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. హనుమకొండ కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు మండలం నుంచి అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఎస్సైకి సన్మానం



మల్హర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా స్పెషల్ అవార్డు అందుకున్న కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్‌ను కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నరేష్‌ను మార్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, కొయ్యూరు ఉపసర్పంచ్ మమత, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు రాజమ్మ, బొబ్బిలి రాజు, ఆర్ని ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల: మండలంలోని నవాబుపేట చలివాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై జె.రమేష్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నవాబుపేట గ్రామానికి చెందిన పప్పు శ్రీనివాస్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా మండల కేంద్రంలో పట్టుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

కేసు నమోదు

గణపురం: మండలకేంద్రంలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేసి వారి వద్ద రూ.8,000 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం ప్రాంతంలో గురువారం పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం తమకు అందడంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడిలో పేకాట ఆడుతున్న శ్రీపతి భిక్షపతి, పల్నాటి రాజు, వాంకుడోతు సతీష్, మునిగంటి రజనికాంత్, ఎడ్ల మల్లేష్, పావుశెట్టి లక్ష్మణ్,దుర్గం సదానందం, దేవ సురేష్, సారయ్య అరెస్టు చేసినట్లు తెలిపారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామ శివారులో గురువారం బొలోరో వాహనంలో ఐదు క్వింటాళ్ల 60 కిలోల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై జె.రమేష్ పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జూకల్ శివారులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా జూకల్ గ్రామానికి కదం రాజు, ముచినిపర్తి గ్రామానికి చెందిన కనిక తిరుపతిల వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం గుర్తించినట్లు తెలిపారు. గ్రామాల్లో బియ్యం సేకరించి మహారాష్ట్రకు వెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

భూపాలపల్లి అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఎన్ఎంలు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వేర్వేరుగా దీక్షలు చేపడుతున్నారు. దీక్షలకు 7200 తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు వెంకటేష్, విష్ణు, భద్రయ్య, శ్రీనివాస్, విష్ణు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి తహసీల్దార్‌గా సునీత గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ రాణి కరీంనగర్ జిల్లాకు బదిలీ కాగా సునీత ఎల్కతుర్తి మండలంలో డిప్యూటీ తహసీల్దార్ పనిచేసి ప్రమోషన్‌పై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సునీతను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్‌గా లక్ష్మీరాజయ్య



మహదేవపూర్: మహదేవపూర్ తహసీల్దార్‌గా గురువారం లక్ష్మీరాజయ్య బాధ్యతలు చేపట్టారు. మంచిర్యాల్ జిల్లా భీమినిలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న లక్ష్మీరాజయ్య పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి



చిట్యాల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చిట్యాల: సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం రాష్ట్రాన్ని సాధించుకుంటే ఇప్పుడు కేసీఆర్ కుటుంబపాలన కొనసాగించడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలను మరిచి ఇప్పుడు ప్రజలకు గాలిలో మేడలు కడుతున్నాడని తెలిపారు. దళితులకు దళితబంధు ఇస్తానని చెప్పి నియోజకవర్గంలో సగం మందికి కూడా ఇవ్వలేదన్నారు. అనంతరం తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల రఘు, సురేష్, రవీందర్, సదానందం, శ్రీకాంత్, ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి, తిరుపతి, రాజేందర్, ఓదేలు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ఎమ్మెల్యే

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విస్మరించాడని ఏబీవీపీ ప్రాంత కార్య సమితి సభ్యుడు వెల్పుల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చిట్యాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో నియమకామైన ఉద్యోగులను తొలగించి ఆయన అనుచరులకే ఇవ్వాలని చూస్తున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, చరణ్, స్టాలిన్, రాకేష్, వెంకటేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



రేగొండలో ధర్నా చేస్తున్న నాయకులు

టేకుమట్ల(రేగొండ): సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నూతన పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు గమనించాలన్నారు. భారీ వర్షాల మూలంగా నష్టపోయిన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకుడు ప్రసాద్‌రావు, తిరుపతిరావు, వేణురావు, బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, దేవేందర్, రాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: గోదావరిఖనిలో ఈ నెల 25న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో నిర్వహించే 16వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మైన్స్ డిపార్ట్‌మెంట్స్‌లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కేటీకే 1 ఇంక్లైన్ నుంచి గంగసారపు శ్రీనివాస్ అసిస్టెంట్ సెక్రటరీ, మాటేటి శ్రీనివాస్, ఎండీ హైమద్, ఐలయ్య, కేటీకే 5 ఇంక్లైన్ నుంచి ఎండీ ఆసిఫ్ పాషా, దోర్నాల తిరుపతి, నవీన్, రాజేందర్, తిరుపతి రెడ్డి, కేటీకే6 ఇంక్లైన్ నుంచి శ్రీనివాస్, కష్టమూర్తి, రాంబాబు, గణేష్, ఓసి -2 నుంచి కరీముల్లా, అల్లి చేరాలు, నారాయణ, తోట రాంచందర్, కృష్ణ పాల్గొన్నారు.

జనక్‌ప్రసాద్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

భూపాలపల్లి అర్బన్: ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్‌కు రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఇవ్వాలని ఐఎన్టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జోగు బుచ్చయ్య కోరారు. ఏరియాలోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికవర్గం కోసం జనక్‌ప్రసాద్ నిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో అధికశాతం కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఓటర్లు ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు రాములు, శంకర్, లక్ష్మీనారాయణ, రవి, సమ్మయ్య పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్న జగదీశ్

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీశ్, హెచ్.ఎ.ముషక్ అలీ, నిర్మల, సత్యనారాయణ, నాగలక్ష్మి, సరస్వతి, పద్మ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల జాబితాలు పరిశీలిస్తాం..



జాబితాను అందజేస్తున్న సభ్యులు

భూపాలపల్లి అర్బన్: జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించిన జాబితాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేసి ఇంటి స్థలాలను అందించడం జరుగుతుందని కలెక్టర్ భవేష్‌మిశ్రా తెలిపారు. గురువారం కాకతీయ ప్రెస్‌క్లబ్ హడక్ కమిటీ కన్వీనర్ నాగపురి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల కోరకు అర్హులైన జర్నలిస్టుల జాబితాను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని జాబితాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అర్హులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. డీపీఆర్‌ఓ కార్యాలయంలో జర్నలిస్టులు దరఖాస్తులు చేసుకునేందుకు ఫార్మాట్ కాపీని తీసుకొని ప్రస్తుతం ఇచ్చిన జాబితాకు జత చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు సామంతుల శ్యామ్, సామల శ్రీనివాస్, క్యాతం సతీష్, జల్ది రమేష్, బెల్లం తిరుపతి, పావుశెట్టి శ్రీనివాస్, మోహన్, ఎడ్ల సంతోష్, అరెల్లి నరేందర్, మహమ్మద్ వలీలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు

కాటారం: మండలంలోని రేగులగూడెం, దామెరకుంట గ్రామాల్లో గురువారం వైద్య సిబ్బంది వైద్య శిబిరాలను నిర్వహించారు. రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్యాస్ స్టౌల పంపిణీ



గ్యాస్‌స్టౌ అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

ఏటూరునాగారం: కొండాయి వరద బాధితులకు హైదరాబాద్ ఆర్యవైశ్య మహాసభ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కామర్స్ ద్వాదశ జ్యోతిర్లింగా ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ ద్వారా గురువారం 180 మందికి గ్యాస్‌స్టౌలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, పంచాయతీ కార్యదర్శి సతీష్, సంస్థ అధ్యక్షుడు సరాబు లక్ష్మణ్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి కటకం శికుమార్, కోశాధికారి లింగ ప్రకాశ్, ఐపీపీ మ్యాడం దయాకర్, ఉపాధ్యక్షులు రేపాల వెంకటేశ్వర్లు, అదనపు ప్రధాన కార్యదర్శి కొక్కొళ్ల సత్యం, చింతల్ ఘాట్ శ్రీరామ్, పీఆర్‌ఓ శ్రీనివాస్, కూర రఘువీర్, సిద్దం శెట్టి వైకుంఠం, శ్రీనివాస్, లక్ష్మణరావు, కృష్ణమూర్తి, గౌరిశంకర్, సత్యనారాయణ, మాధవ్, సతీష్, రమేష్, ప్రభాకర్, గుంత రమేష్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్ట్

మహదేవపూర్: మండలంలోని సురారం గ్రామంలో అటవీ శాఖ అధికారుల పనులకు ఆటంకం కల్గిస్తున్నారని అరుగురు దళిత మహిళలను గురువారం ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. పనులు చేయకుండా అడ్డుకుంటున్నారని అధికారులు పోలీసులకు తెలపడంతో పులయ్యల లచ్చక్క, లక్ష్మి, బాలక్క, చేన్నూరి లక్ష్మి, కోయ్యల కొండక్క, రోషమ్మను ముదస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

నేడు కాంగ్రెస్‌లో ఎంపీపీ చేరిక!

కాళేశ్వరం: మహదేవపూర్ ఎంపీపీ బన్సోడ రాణిబాయిరామారావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. నేడు(శుక్రవారం) భూపాలపల్లి డీసీసీ కార్యాలయంలో మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం ఆమెపై సొంత పార్టీ ఎంపీటీసీలు అవిశ్వాసం పెట్టడంతో పార్టీ నుంచి బయటికి రావలసి వచ్చినట్లు తెలుస్తోంది. అవిశ్వాసం వీగిపోవడంతో పార్టీని విడి కాంగ్రెస్ గూటికి చేరనున్నారు.

తల్లిపాలతో పిల్లలకు రోగనిరోధక శక్తి



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ శిరీష

వెంకటాపురం(కె): తల్లిపాలతోనే పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ శిరీష అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సెర్ప్ వీఓఏల సమావేశంలో శిరీష మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతోపాటు అంగన్‌వాడీకేంద్రంలో ఇచ్చే బాలామృతం ఇవ్వాలని కోరారు. తల్లిబిడ్డకు పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ముత్తమ్మ, ఏపీఎం కరుణాకర్, సీసీ సమ్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, చంద్రకళ, పోషణ అభియాన్ స్టాఫ్ విజేందర్, టీచర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జయప్రద

చిట్యాల: మండలంలోని ఏలేటిరామయ్యపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐసీడీఏస్ సూపర్‌వైజర్ జయప్రద గురువారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ భవేష్‌మిశ్రా అందజేసిన కుర్చీలలో గర్భిణులను కుర్చోబెట్టి భోజనాలు వడ్డించారు. ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్ ప్రతిభ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మంగపేట: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ సూచించారు. మండలంలోని దోమెడలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పలువురి ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు.ప్రధానంగా దోమ కాటుతో జ్వరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వినియోగించాలని సూచించారు. అనంతరం వైద్య శిబిరాన్ని నిర్వహించి 53 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావణ్, హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న అనూష

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో కలెక్టర్ భవేష్‌మిశ్రా ఆదేశాల మేరకు 'బేటి బచావో..బేటి పడావో' పథకంపై డీహెచ్ఈడబ్ల్యూ మిషన్ శక్తి జెండర్ స్పెలషలిస్టు అనూష విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికల లింగ నిష్పత్తిలో క్షీణత నిరోధించడం, మహిళసాధికారిత, బాలికల విద్య, సంక్షేమం కోసం ప్రొత్సహించాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి పీసీ ఆక్టు 1994, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఆపద సమయంలో 181, 14567, 109లు టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్టు మమత, టీఎస్ లక్ష్మీప్రసన్న, సూపర్‌వైజర్ నాగరాణి, వైద్యాధికారి డాక్టర్ సుస్మిత, సిబ్బంది సమ్ము, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల: వెంకట్రావుపల్లి గ్రామ శివారులోని ఇసుక రీచ్‌లపై వేలం పాట వేసి వచ్చిన డబ్బులతో వరద బాధితులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం వెంకట్రావుపల్లె గ్రామంలో పల్లేనిద్రలో భాగంగా వెంకట్రావుపల్లి, బూర్నపల్లి గ్రామ శివారులలో అక్రమంగా 50 ఎకరాలలో ఇసుక డంపులను నిల్వ చేయగా వాటిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక వ్యాపారం చేస్తూ పేద ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ఇసుక క్వారీని రద్దు చేసి వేలం పాట వేసి వచ్చే నిధులు చలివాగు, మానేరు వాగు పరివాహక ప్రాంతాల్లో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్, వీరేశం, కొమురయ్య, సదానందం, రాజమౌళి, కిరణ్, మొగిలి, సదయ్య,,సాంబయ్య మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

కాటారం: బీజేపీ బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పలు మండలాలకు సంబంధించిన అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సునీల్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో కమిటీలు వేయాలని ఆదేశించారు. రానున్న కాలంలో మంథని, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, పిలుమర్రి సంపత్, శ్రీమన్నారయణ, నిరంజన్, పాగె రంజిత్, నాయకులు పాల్గొన్నారు.

భూములు ఇప్పించాలని ర్యాలీ



ర్యాలీగా వస్తున్న నాయకులు

మహదేవపూర్: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన దళితులు తమ భూముల్లో అటవీ శాఖ అధికారులు మొక్కలు నాటుతున్నారని తమ భూములు తమకు ఇవ్వాలని ర్యాలీతో వచ్చి తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ.. సూరారం గ్రామంలో సర్వే నంబర్ 279లో 60 ఎకరాల భూమిని గత 20 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వాలు 120 మందికి ఒక్కొక్కరికీ 18 గుంటల చొప్పున 60 ఎకరాలు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు అటవీశాఖ అధికారులు భూమిని చదును చేసి మొక్కలు నాటుతున్నారని వాపోయారు. అడ్డుకోవడానికి వెళ్లితే పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారన్నారు. కొయ్యల మల్లయ్య, జిల్లెల నాగరాజు, శేఖర్, శ్రీనివాస్, వెంకటస్వామి, మహేష్, మహిళలు మల్లక్క, లక్ష్మి, సమ్మక్క రజిత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కార్మికుడి మృతి

భూపాలపల్లి అర్బన్: రోడ్డు ప్రమాదంలో కార్మికుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని బాంబలగడ్డ సమీపంలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి చొటు చేసుకుంది. ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన బానోత్ కృష్ణనాయక్(45) ద్విచక్ర వాహనంపై కాటారం వైపు నుంచి భూపాలపల్లికి వస్తున్నాడు. ఈ క్రమంలో సంతోషిమాత ఆలయ సమీపంలో ప్రధాన రహదారిపై టిప్పర్ ఎలాంటి ఇండికేషన్ లేకుండా పార్క్ చేసినట్లు తెలిపారు. దీంతో టిప్పర్‌ను గమనించకుండా కృష్ణనాయక్ వెనక నుంచి ఢీకొట్టిగా తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ఏరియాలోని ఓపెన్‌కాస్టు ప్రాజెక్ట్-2లో విధులు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఏటూరునాగారం: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఏటూరునాగారం సౌత్ రేంజ్ అధికారి, డీఆర్‌ఓ నరేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి.వెంకటేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ ఈవెంట్స్‌లను నిర్వహించారు. ఈ క్రీడలను నరేందర్ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో విద్యార్థుల్లో చురుకుదనం ఏర్పడుతుందన్నారు. అనంతరం కోచ్ కుమారస్వామి మాట్లాడుతూ.. ఈ పోటీలు అండర్ 14, 16, 18, 20 మెన్, ఉమెన్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లయ్య, బ్లడ్ డోనర్స్ సభ్యుడు వహీద్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, రమేష్, శ్యామలత, వెంకటేష్, శ్రీనివాస్, స్వరూప పాల్గొన్నారు.